GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 11-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి..



అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం!

- ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ప్రమాదాలు పొంచి ఉన్నా స్పందన కరువు
- ఇంద్ర హాస్పిటల్–కోత్వాలగూడ రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటం
- మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్



గండిపేట్,(క్రైమ్ మిరర్):

ప్రజలకు సురక్షితమైన రహదారులను అందించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇంద్ర హాస్పిటల్ నుండి కోత్వాలగూడకు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మారింది. అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలు, దెబ్బతిన్న రహదారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో రహదారి దుస్థితి కారణంగా వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.



2

స్థానికుల వేదన..

“ ఈ రహదారిపై ప్రయాణంచడం ఇప్పటికే చాలా ప్రమాదకరంగా మారింది. తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ”



పల్గుల-3 క్వారీలో అదనపు వసూళ్లపై నిఘా ఏది?

- లోడింగ్ చార్జీల పేరుతో అదనపు వసూళ్ల ఆరోపణలు.. విచారణ ఎప్పుడు?
- ఇసుక లారీల దూకుడుతో ప్రజల ప్రాణాలకు ముప్పు
- దుమ్ము ధూళితో పంటలకు నష్టం.. రైతులకు న్యాయం జరిగేదెప్పుడు?



5

గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి..

ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,వృద్ధులు,ఆసుపత్రులకు వెళ్లే రోగులు సైతం ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరి వాటి లోతు తెలియకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోంది.రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక గుంతలు కనిపించక వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఒకవైపు రహదారి దుస్థితి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంటే,మరోవైపు సంబంధిత అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.ప్రజల నిత్యావసర ప్రయాణాలకు కీలకంగా ఉన్న రహదారిపై ఇంతటి దుస్థితి నెలకొన్నా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా రహదారి నాణ్యతను పరిశీలించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.అసలు ఈ రహదారి నిర్వహణ బాధ్యత ఏ శాఖ పరిధిలో ఉంది? రహదారి దుస్థితిపై అధికారులకు సమాచారం లేదా? ప్రమాదాలు జరిగిన తర్వాతే స్పందిస్తారా? ప్రజల నుంచి ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో రహదారిని పరిశీలించడంతో పాటు తక్షణ మరమ్మతులు చేపట్టాలి.అవసరమైతే పూర్తిస్థాయి రహదారి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు కేటాయించాలి.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



అడుగడుగునా గుంతలే.. ప్రయాణం నరకప్రాయం

ప్రజలకు సురక్షితమైన రహదారులను అందించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉన్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి.ఇంద్ర హాస్పిటల్ నుంచి కొత్వాల్గూడకు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మారింది.అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలు,దెబ్బతిన్న రహదారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో రహదారి దుస్థితి కారణంగా వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

వర్షం వస్తే మరింత ప్రమాదకరం..

వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరి వాటి లోతు తెలియకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోంది.రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక గుంతలు కనిపించక వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది.

విద్యార్థులు,వృద్ధులకు తప్పని ఇబ్బందులు..

పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,వృద్ధులు,ఆసుపత్రులకు వెళ్లే రోగులు సైతం ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల నిత్యావసర ప్రయాణాలకు కీలకంగా ఉన్న ఈ మార్గం అధ్వానంగా మారడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు.. ప్రజల్లో ఆగ్రహం...

ఒకవైపు రహదారి దుస్థితి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంటే,మరోవైపు సంబంధిత అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఇంతటి దుస్థితి నెలకొన్నా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు కనిపించకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అసలు ఈ రహదారి నిర్వహణ బాధ్యత ఏ శాఖ పరిధిలో ఉంది? రహదారి దుస్థితిపై అధికారులకు సమాచారం లేదా? ప్రమాదాలు జరిగిన తర్వాతే స్పందిస్తారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

తాత్కాలిక మరమ్మతులు కాదు.. శాశ్వత పరిష్కారం కావాలి...

తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా రహదారి నాణ్యతను పరిశీలించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.అవసరమైతే రహదారి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు కేటాయించాలి.ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలి.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ప్రమాదాలు జరగకముందే రహదారికి మరమ్మతులు చేపట్టి సురక్షిత ప్రయాణానికి బాటలు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.50 లక్షల విరాళం..

ం దాతలు ముందుకు రావడం సంతోషం: డిజిపి సి. వి. ఆనంద్


ం పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత: ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్ డి. శ్రీనివాసరెడ్డి

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం మైండ్ స్పేస్ లోని పెరెల్ క్లబ్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందజేశారు. ఈ నిధులను పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు. పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్యను అందించడమే ఈ పాఠశాల లక్ష్యం. విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా అభినందించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఇతర రంగాల్లోనూ మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగానికి చెందిన సంస్థలు, ఆర్టీసీ, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల బహిరంగ సభ

చిట్యాల క్రైమ్ మిర్రర్: ఏఐకేఎస్ జాతీయ మహాసభల బహిరంగ సభకు యువతీ యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య పిలుపు చిట్యాల అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 15వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన రెడ్ షర్ట్స్ వాలంటీర్ల కవాతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముందు జరిగే ప్రదర్శనలో పది వేల మంది యువతీ యువకులతో రెడ్ షర్ట్స్ వాలంటీర్ల కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కవాతును క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించేందుకు యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగ హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను తొలిసారిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ మహాసభలు రైతాంగ ఐక్యతకు, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై జరిగే ఈ మహాసభలకు యువత సంఘీభావంగా నిలవాలని, నవంబర్ 15న నిర్వహించే రెడ్ షర్ట్స్ వాలంటీర్ల భారీ కవాతుతో పాటు బహిరంగ సభలోనూ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ చిట్యాల మండల కార్యదర్శి కూనూరు గణేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు అరూరి ప్రణీత్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కొంపెల్లి భరత్, మండల నాయకులు చంటి, జిట్ట హరీష్, సాయి, ఎం.డి. అదిల్, వంశీ, సిద్ధూ, అజిత్, శివ, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.





భక్తిశ్రద్ధలతో లక్ష్మీపూజ నిర్వహించిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి

గండిపేటక్రైమ్ మిర్రర్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ ఉషారాణి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా దీపాలు వెలిగించి, లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం దొంతులకు పూజలు చేసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా ఇళ్లలో దీపాలు వెలిగించి, లక్ష్మీదేవిని ఆరాధించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తి, సంప్రదాయాల నడుమ దీపావళి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

మియాపూర్ భూములు అమ్మితే ఊరుకోం...

రవికుమార్ యాదవ్....

క్రైమ్ మిర్రర్ మియాపూర్: సర్వే నంబర్లు 100, 101లోని 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆ భూములను అమ్మాలని ప్రభుత్వం చూడటాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఎం.ఏ. నగర్ కాలనీని సందర్శించి బాధితులతో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్... వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియాకు అమ్మే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 150 ఎకరాల్లో ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ వంటి కాలనీల్లో పేదలు నివసిస్తున్నారని, మిగిలిన 400 ఎకరాలను అమ్మకుండా ఆసుపత్రి, కళాశాల, పార్కులు, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. భూముల అమ్మకాన్ని అడ్డుకోకుండా స్థానిక ఎమ్మెల్యే మౌనంగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే శేరిలింగంపల్లి నుంచే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక వైభవానికి కొత్త రూపం.. కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

- నూతన ఆలయ నిర్మాణ పనుల పురోగతిపై ధర్మకర్తల ఆరా
- క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ఆలయ ధర్మకర్తలు
- నిర్మాణ పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు.. సలహాలు



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయానికి ఆధ్యాత్మికంగానే కాకుండా చారిత్రకంగా కూడా విశిష్టమైన గుర్తింపు ఉంది. నిత్యం స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే ఈ పుణ్యక్షేత్రంలో ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నూతన ఆలయ నిర్మాణ పనుల పురోగతిని ఆలయ ధర్మకర్తలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి..

ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ, సీతయ్య, దొడ్ల అశోక్, కుంభం పద్మ, మంచినీళ్ల దుర్గయ్య ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. వివిధ నిర్మాణ విభాగాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు ఏ మేరకు పూర్తయ్యాయి? ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాలు ఏమిటి? తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలి? అనే అంశాలపై దృష్టి సారించారు.

నాణ్యతతో కూడిన నిర్మాణాలే లక్ష్యం..

ఆలయ పునర్నిర్మాణం అనేది కేవలం భవన నిర్మాణం మాత్రమే కాదని, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్ర అభివృద్ధి అని ఈ సందర్భంగా ధర్మకర్తలు పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు.

భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి..

కాళేశ్వరం క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం అందుబాటులోకి రావాలంటే ఆలయ అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా జరుగుతున్న పునర్నిర్మాణ పనులను ధర్మకర్తలు పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆలయ వైభవం మరింత ఇనుమడించేలా..

పునర్నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం కాళేశ్వరం క్షేత్రం మరింత సుందరంగా రూపుదిద్దుకోవడంతో పాటు భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు అందించడం ద్వారా ఆలయ అభివృద్ధిలో ధర్మకర్తలు తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.

పట్టుదల, నిరంతర కృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు



వృక్షశాస్త్రంలో స్వర్ణ పతకం సాధించిన ఆకంగళ్ల రమణీనీలకు ఘన సన్మానం

క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషి ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఆకంగళ్ల జంగయ్య కుమార్తె ఆకంగళ్ల రమణీనీల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ వృక్షశాస్త్రం (బోటనీ)లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు టంగుటూరు గ్రామంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. యాదయ్యతో పాటు బంధువులు, గ్రామస్తులు రమణీనీలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎం. యాదయ్య, డాక్టర్ సాయి సింధు, సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్, ఉపాధ్యాయుడు ఏ. నర్సింలు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని నిరంతర కృషి, పట్టుదల, అంకితభావంతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. రమణీనీల సాధించిన విజయం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రమణీనీల సాధించిన స్వర్ణ పతకం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా తల్లిదండ్రులకు, గురువులకు, కుటుంబ సభ్యులకు, టంగుటూరు గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. ముఖ్యంగా విద్యార్థినులు, యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించడంతో పాటు పరిశోధనా రంగంలో కూడా విశేష గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం. యాదయ్య, డాక్టర్ సాయి సింధు, మర్పల్లి అశోక్, ఏ. నర్సింలు, టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ ఆకంగళ్ల గోపాల్, ఉపసర్పంచ్ సత్తయ్య, ఎం. శంకరయ్య, ఎం. బాలయ్య, ఎం. హరిశ్రీవస్తవ్, ఏ. జంగయ్య, ఏ. అనితా దేవి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలిఁ


పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేస్తూ, ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పదాధికారులు, ఆపై స్థాయి నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా మండల కమిటీలో బాధ్యతలు స్వీకరించిన పదాధికారులకు నియామక పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ.. సంస్థాన్ నారాయణపురం మండలంలో భారతీయ జనతా పార్టీ చాపకింద నీరులా విస్తరిస్తోందని, మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందనే భరోసా కల్పిస్తూ, వారికి మనోధైర్యాన్ని అందించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 13 ఏళ్లలో దేశంలో అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు. 2014లో 36 శాతంగా ఉన్న పేదరికం ప్రస్తుతం రెండు శాతానికి చేరిందని పేర్కొంటూ, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన అగ్రగామి దేశంగా నిలబెట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీని ఎన్నికల్లో నేరుగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమిలోని 29 పార్టీలు ఎస్ఐఆర్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ఆ ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టేందుకు బీజేపీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ రెండు సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడంతో పాటు వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ స్థానాల్లో కూడా విజయాలు సాధించడం శుభపరిణామమని అన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీని ప్రక్షాళన చేసి, పార్టీ కోసం సమయం కేటాయించే చురుకైన కార్యకర్తలను బూత్ అధ్యక్షులుగా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసోజు వెంకటాచారి, గొల్లూరి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శులు జక్కర్తి బిక్షం, చిలువేరు వెంకటేశం, కోడూరు బీరయ్య, ఉపాధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్, కట్కూరి లక్ష్మీ, వెంకటేష్ గౌడ్, కార్యదర్శులు గూడూరు ఇంద్రసేనారెడ్డి, జక్కర్తి నరసింహ, జర్పుల వినోద్, అంతటి సురేష్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి కోగూరి శ్రవణ్ కుమార్, ఉపసర్పంచ్ మెరుగు సైదులు, బీజేవైఎం అధ్యక్షుడు ఉష్కావుల గిరిబాబు గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కుకుడాల మహేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నెల్లికంటి శ్రీశైలం యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చెరుకుపల్లి రమణమ్మ, దళిత మోర్చా అధ్యక్షుడు అనిల్, చేనేత సెల్ కన్వీనర్ గూడేల్లి బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ కరంటోత్ రమేష్ నాయక్, చెరుకుపల్లి సత్తయ్య, కందాల నర్సింహ,తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరువును జాతీయ విపత్తుగా గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఐ. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మునుగోడు క్రైమ్ మిర్రర్ : రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని. ఎల్ నినో– ముసురు తుపాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని కౌలు తీసుకున్న రైతులకు నష్టపరిహారం కరువు రైతులకు నేరుగా ఇవ్వాలని. సీపీఐ ఆధ్వర్యంలో మునుగోడు తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా రైతులతో చేపట్టడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలేక ఎలినోవా ప్రభావంతో సరిపడా వర్షాలు కురువక రైతులు వేసిన అన్ని రకాల పంటలు పూర్తిగా నష్టపోయారు .గతంలో పత్తి ఎకరాకు 10 క్వింటాల నుండి 15 కింటాలు దిగుబడి వచ్చేదని ఈ సంవత్సరం ఎకరాకు కింటల్ నుండి రెండు కింటాలే వచ్చిందని వరి రైతులు పూర్తిగా నష్టపోయారని అందుకని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కరువును జాతీయ విపత్తుగా గుర్తించి రైతులకు నష్టపరిహారం .వరి రైతులకు ఎకరాకు 30000 పత్తి.వాణిజ్య పంట రైతులకు 50,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ప్రాజెక్టు పూర్తి చేసి మునుగోడు దేవరకొండ నియోజకవర్గం సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు .జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గురుజ రామచంద్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి నరసింహ, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి లాలు, చల్మెడ సర్పంచ్ బండమీది యాదయ్య,మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య ,మండల కమిటీ సభ్యులు ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న,ఉదయ్ కుమార్, కట్ట దశరథ,టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



పడిపూజ కార్యక్రమానికి కేటీఆర్‌ను ఆహ్వానించిన గుర్ల తిరుమలేష్...

క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి ఈ నెల 15న నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్‌లో జరగబోయే అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు ఆ పార్టీ నాయకులు గుర్ల తిరుమలేష్.ఈఈ సందర్భంగా తప్పకుండా వస్తానని కేటీఆర్ తిరుమలేష్‌కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకిటి శంకర్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను కొత్త నిబంధనలపై అధికారులకు శిక్షణ...



క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : క్యూర్ చట్టం 2026 కింద ఆస్తి పన్ను నిబంధనలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) అధికారులకు ఓరియంటేషన్ నిర్వహించింది. హైటెక్ సిటీలోని సిఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.క్యాపిటల్ వ్యాల్యూ విధానంలో ఆస్తి పన్ను లెక్కింపు, ఆన్‌లైన్ ప్రాసెసింగ్‌పై అదనపు కమిషనర్ (రెవెన్యూ) వివరించారు.

మాదాపూర్‌లో సదర్ సాహితా ఉత్సవంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్...



క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్‌లో నిర్వహించిన సదర్ సాహితా ఉత్సవంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, యాదవ సోదరులు, స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. సదర్ ఉత్సవం ద్వారా యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యత, వారసత్వాన్ని భావితరాలకు అందించడం విశేషమని ఆయన అన్నారు.



అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు పాపిశెట్టి రాము ఆర్థిక సాయం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాత్లావత్ దేవి మణిపాల్ కుమార్తె ప్రియమణి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రియమణి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్రి తార్ సింగ్, రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీనునాయక్, రమేష్ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నేనావత్ తార్ సింగ్, ఉపసర్పంచ్ ఆర్. నరేష్, వార్డు సభ్యుడు పాత్లావత్ కృష్ణ, మెండే శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వంగూరు): వంగూరు మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల అంతమ్మ (93) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేనేపల్లి గణేష్ రావు, మాజీ సర్పంచులు గంధం లింగయ్య, అక్కి లావణ్య ఎల్లాగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బండపల్లి భాస్కర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అంతమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు..ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండపల్లి జంగయ్య, వార్డు సభ్యులు సుమన్, అక్కి మురళి, నారమోని జంగయ్య, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, ఆలేరు మల్లేష్, తుమ్మలపల్లి లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల్లికంటి మురళి, బాషమోని కృష్ణ, దామోదర్, లట్టుపల్లి సాయిలు, సి. లక్ష్మయ్య, రమేష్, బండపల్లి శ్రీశైలం, భాషమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పల్గుల-3 క్వారీలో అదనపు వసూళ్లపై నిఘా ఏది?

- లోడింగ్ చార్జీల పేరుతో అదనపు వసూళ్ల ఆరోపణలు.. విచారణ ఎప్పుడు?
- ఇసుక లారీల దూకుడుతో ప్రజల ప్రాణాలకు ముప్పు
- దుమ్ము ధూళితో పంటలకు నష్టం.. రైతులకు న్యాయం జరిగేదెప్పుడు?



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని పల్గుల-3 ఇసుక క్వారీ వ్యవహారంపై గతంలో వెలుగులోకి తీసుకొచ్చిన ఆరోపణలు ఇంకా చర్చనీయాంశంగానే ఉన్నాయి. అదనపు లోడింగ్ చార్జీల వసూళ్లు, ఓవర్‌లోడింగ్ లారీల రవాణా, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉంది.



అదనపు వసూళ్లపై విచారణ ఎప్పుడు?

క్వారీలో ప్రభుత్వ నిర్ణీత చార్జీలకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో లారీపై అదనపు భారం పడుతున్నట్లు డ్రైవర్లు, యజమానులు చెబుతున్నట్లు సమాచారం. ఈ వసూళ్లకు అధికారిక అనుమతులు ఉన్నాయా? ప్రతి చెల్లింపునకు రసీదులు ఇస్తున్నారా? అదనపు డబ్బులు ఎవరికి చేరుతున్నాయి? అనే అంశాలపై గనులు, భూగర్భ శాఖ అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి.

లారీల వేగానికి అడ్డుకట్ట వేసేదెప్పుడు?

క్వారీల నుంచి ఇసుక లోడుతో బయలుదేరుతున్న భారీ వాహనాల ఓవర్‌లోడింగ్, అతివేగంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ రహదారులపై ఇసుక లారీల రాకపోకలతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే రవాణా శాఖ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దుమ్ము ధూళితో రైతులకు నష్టం.. పరిహారం ఏది?

ఇసుక లారీల నిరంతర రాకపోకలతో రహదారుల వెంట దుమ్ము ధూళి వ్యాపించి సమీపంలోని పంట పొలాలపై ప్రభావం చూపుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. పంటలపై దుమ్ము పేరుకుపోవడంతో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోతున్న రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారా? నష్టాన్ని అంచనా వేసి న్యాయమైన పరిహారం అందిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఏది?

పల్గుల-3 క్వారీపై గనులు, భూగర్భ శాఖ, రవాణా, పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలి. అదనపు వసూళ్ల ఆరోపణలు, లారీల బరువు, రవాణా అనుమతులు, పర్యావరణ నిబంధనల అమలుపై సమగ్ర విచారణ చేపట్టాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆదాయం కోసం నిర్వహించే క్వారీలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా, రైతుల పంటలకు నష్టంగా మారకూడదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతారా? అదనపు వసూళ్ల ఆరోపణలకు తెరదించుతారా? రైతులకు న్యాయం చేస్తారా? అన్నది వేచి చూడాలి.

పల్గుల-3 క్వారీ వ్యవహారంపై వాస్తవాలు వెలుగులోకి వచ్చే వరకు క్రైమ్ మిర్రర్ పరిశీలన కొనసాగుతుంది.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది

సూరారంలో విద్యార్థి సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కమిటీ ఏర్పాటు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిగ విద్యార్థి సమాఖ్య నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇన్‌చార్జి జిల్లెల నాగరాజ్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్ మాదిగ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీలో వివిధ బాధ్యతలకు విద్యార్థి నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ వివరాలు:

1. అధ్యక్షుడు: కొయ్యాల అక్షయ్ కుమార్ మాదిగ
2. ఉపాధ్యక్షుడు: కొయ్యాల నూతన్ కుమార్ మాదిగ
3. ప్రధాన కార్యదర్శి: ఎనగందుల సన్విత్ కుమార్ మాదిగ
4. కార్యదర్శి: జిల్లెల్ల ప్రిన్స్ మాదిగ
5. కోశాధికారి: కోరల్ల అంజన్న మాదిగ
6. ప్రచార కార్యదర్శి: కోరల్ల రిషి మాదిగ

విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యాభివృద్ధి, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా నూతన కమిటీ పనిచేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. సూరారం గ్రామంలో విద్యార్థి సంఘం కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు నూతన కమిటీ కృషి చేయనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన..

అంజన్న గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

200 మందికి నేత్ర పరీక్షలు.. **35 మందికి శస్త్రచికిత్స..**



కోదాడ నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్): కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతో కోదాడ 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 200 మంది పాల్గొని నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య పరీక్షల అనంతరం 35 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించిన వైద్యులు,వారికి చికిత్స చేశారు.పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. సామాజిక బాధ్యతతో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన కౌన్సిలర్ కారింగుల అంజన్ గౌడ్ కృషిని పలువురు అభినందించారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చలిగంటి ప్రసాద్,పంది తిరపయ్య ఎన్సిహెచ్ రాము,రాపోలు శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్,వంగవీటి శేఖర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మిట్టకోలు కమలాకర్,చలిగంటి రంగా, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, మల్లయ్య, స్టాలిన్,నర్సి, శివ, శేషు,నజీర్, రవి తదితరులు పాల్గొన్నారు

చెరుకు మద్దతు ధర ప్రకటించాలి: అదనపు కలెక్టర్ సంగీత

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.. ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సూచన



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10: చెరుకు రైతులకు గిట్టుబాటు అయ్యేలా చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించి చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంగీత సూచించారు. రైతుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని మరో రెండు, మూడు రోజుల్లోగా చెరుకు మద్దతు ధరతో పాటు రవాణా చార్జీలను నిర్ణయించి ప్రకటించాలని ఫ్యాక్టరీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, చెరుకు రైతులు, చక్కెర శాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల అభివృద్ధి, రైతుల సంక్షేమం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్టరీ యాజమాన్యాలు సహేతుకమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా, ఫ్యాక్టరీలు కూడా ఇబ్బందులు ఎదుర్కోకుండా సమన్వయంతో ధర నిర్ణయించాలన్నారు. ప్రకటించిన ధర వివరాలను జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో చెరుకు దిగుబడులు తగ్గడంతో పాటు సాగు పెట్టుబడి ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఫ్యాక్టరీలు చెల్లించే సాధారణ ధర కంటే అధిక ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. చెరుకు టన్నుకు కనీసం రూ.5,000 మద్దతు ధర కల్పించేలా ఫ్యాక్టరీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల్లో చెరుకుకు మెరుగైన ధర లభిస్తోందని, తమకు కూడా ఆయా రాష్ట్రాల్లోని ఫ్యాక్టరీలకు చెరుకు సరఫరా చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎరువులు, డీజిల్ ధరలు, చెరుకు నరికే కూలీల ఖర్చులు, రవాణా చార్జీలు పెరిగిన నేపథ్యంలో రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా ధర నిర్ణయించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సీడీసీ సంగారెడ్డి చైర్మన్, రాష్ట్ర చెరుకు పరిశ్రమల పునరుద్ధరణ కమిటీ సభ్యుడు జి. రాంరెడ్డి, సీడీసీ రాయికోడ్ చైర్మన్ ఎం.డి. మోబిన్, రైతు ప్రతినిధులు నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, నాజర్, మల్లారెడ్డి, చందర్ తదితరులు, ఫ్యాక్టరీ ప్రతినిధులు, చక్కెర శాఖ అధికారులు రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...

ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్.



క్రైమ్ మిర్రర్, మాదాపూర్: మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్‌లో సదర్ ఉత్సవాలు ఎలిమేలా నర్సింహా (జ్యాక్) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సదర్ ఉత్సవాలలో జూబ్లీహిల్స్ నియోజవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ..పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర్లో గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు విన్నాసాలలో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ,కవిత,ప్రవీణ్,జాక్, వినోద్, శ్రీకాంత్, లడ్డు, సాయి, భాజ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ చేతుల మీదుగా జూపల్లి భాస్కరరావుకు ఘన సన్మానం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వెల్దండ మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే నాయకుల్లో జూపల్లి భాస్కరరావు ఒకరని పేర్కొన్నారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ ప్రజాసేవలో ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలమని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రుల సమస్యలపై పోరాటానికి సిద్ధం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి

కేటీఆర్‌ను కోరిన గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్): తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో తాను పోషించిన పాత్రతో పాటు, సర్పంచిగా, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవాన్ని కేటీఆర్‌కు వివరించినట్లు తెలిపారు. ప్రస్తుతం బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా పార్టీ వాణిని ప్రజల్లోకి తీసుకెళ్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యావంతుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై శాసనమండలిలో గళం వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకత్వం అవకాశం కల్పిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడటంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి పేర్కొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి సమస్యలు, పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు అందజేశారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు సుభాష్, బుచ్చిబాబు, బుజ్జి, శేఖర్ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలకు ప్రజల నుంచి విశేష స్పందన

పేదల దశాబ్దాల కల సాకారం.. ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: తెలంగాణ ప్రజాప్రభుత్వం దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు విజయవంతం కావడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. లక్షలాది పేద కుటుంబాలు తమ సొంత ఇందిరమ్మ ఇళ్లలో ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కేవలం నివాసాలు మాత్రమే కాదని, పేదల దశాబ్దాల కలలకు సాకారం, వారి ఆత్మగౌరవానికి ప్రతీకలని అన్నారు. ఈ వేడుకలకు ప్రజల నుంచి లభించిన విశేష స్పందన తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.



క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మంగళవారం తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ సూచించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఆయన సూచించినట్లు పేర్కొన్నారు.ఈ భేటీలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు సీజీఆర్ పరామర్శ

కార్యకర్తలకు భరోసా.. ఆర్థిక సాయం అందజేత



జిన్నారం, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10: అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించి అండగా నిలిచారు. జిన్నారం మండల కేంద్రానికి చెందిన పార్టీ కార్యకర్తలు దానిని భాస్కర్, చిటుకుల బాలేష్ కుటుంబాలను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి మనోధైర్యం కల్పించడంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పార్టీ సీనియర్ కార్యకర్త దన్నారం బిక్షపతి గౌడ్ అనారోగ్యానికి గురికావడంతో ఆయనను కూడా సీజీఆర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ యువజన విభాగం సభ్యుడు కంది ప్రసాద్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 12న సంగారెడ్డిలో జాబ్ మేళా

225 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు..

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 12వ తేదీన గురువారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 11 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సాయి ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ద్వారా 200 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, టెక్నికల్ డిగ్రీ విద్యార్హతలు కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న పురుషులు, మహిళలు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.17,288 వేతనంతో పాటు భోజనం, వసతి, ప్రయాణ సౌకర్యాలు కల్పించనున్నారు. అదేవిధంగా శ్రీరామ్ జనరల్ ఇన్యూరెన్స్ సంస్థలో 25 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. డిగ్రీ అర్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న పురుష అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఫ్రెషర్స్‌కు నెలకు రూ.15,000 వేతనం అందించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రవికిరణ్ రెడ్డి సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో లేదా 08455-271010 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఒకే చోట మహిళలకు నాలుగు రక్షణ సేవలు

గచ్చిబౌలిలో భరోసా భవనం ప్రారంభించిన డీజీపీ సీ.వీ.ఆనంద్...



క్రైమ్ మిర్రర్ గచ్చిబౌలి: మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ పోలీసులు గచ్చిబౌలిలో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేశారు. షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ూుుఖ), భరోసా, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (జణజుఐ) అనే నాలుగు విభాగాలను ఒకే చోటికి తీసుకొచ్చారు. మంగళవారం ఈ నూతన భవనాన్ని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) సున్‌ప్రీత్ సింగ్, డీసీపీలు రితిరాజ్, కోటి రెడ్డి, చింతా శ్రీనివాస్, శేషాద్రిని, టి. అన్నపూర్ణ, వై.వి.ఎస్.ఎస్. సుధీంద్ర, కె. సృజన, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డా. జి. శ్రీజన, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. రహేజా గ్రూప్ సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. రహేజా గ్రూప్ డైరెక్టర్ శ్రవణ్ గొనే సహకారంతో, ఎస్సీఎస్సీ సమన్వయంతో ఈ ప్రాజెక్ట్ పూర్తయింది.

నాలుగు విభాగాల సేవలు ఇలా:

- షీ టీమ్స్: మహిళల వేధింపులు, ఈవ్ టీజింగ్‌పై చర్యలు
- ఏ ఎచ్ టీ యు : అక్రమ రవాణా, దోపిడీ నుంచి మహిళలు, చిన్నారుల రక్షణ
- భరోసా: వేధింపులు, లైంగిక దాడి బాధితులకు సమగ్ర సహాయం
- సీడీఈ డబుల్యూ : కుటుంబ, వైవాహిక వివాదాలకు కౌన్సెలింగ్ ద్వారా పరిష్కారం
- ఒకే భవనంలో నాలుగు సేవలు అందుబాటులోకి రావడంతో బాధితులకు వేగంగా న్యాయం, సహాయం అందనుంది.

బెట్టింగ్ ఆట కాదు.. కుటుంబాలను కూల్చే మహమ్మారి..!

లోన్ ఏజెట్ల వత్తిడితో హర్షాగూడలో హత్మ హత్య చేసుకున్న ఏ ఆర్ కానిస్టేబుల్ శ్రీను..!

లోన్ యాప్‌లతో యువత అప్రమత్తంగా ఉండాలి --- పోలీసుల హెచ్చరిక..! **వసూళ్ల ఫోన్ కాల్స్ తో మనస్తాపం.. కుటుంబంలో తీరని విషాదం**

8 నెలల కాపురం.. విషాదంగా మారిన కానిస్టేబుల్ జీవితం **రూ.16 లక్షలు తీర్చినా తీరని అప్పుల బాధ.. మళ్ళీ రూ.5 లక్షల లోన్ యాప్ అప్పు**



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్‌ల అప్పుల ఒత్తిడి మరో నిండు జీవితాన్ని బలి తీసుకుంది. మహేశ్వరం మండలం హర్షగూడకు చెందిన పోలీసు కానిస్టేబుల్ శ్రీను హత్మ హత్య చేసుకున్నాడు.స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.శ్రీను, ఆయన భార్య ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. పెళ్లయి కేవలం 8 నెలలు మాత్రమే అయింది. మంచి భవిష్యత్తు ఉంటుందని కుటుంబం ఆశించిన సమయంలో ఈ విషాదం జరగడం అందరినీ కలచివేసింది.16 లక్షలు తీర్చినా.. మళ్ళీ అప్పులు! గతంలో శ్రీనుకు సుమారు రూ.16 లక్షల వరకు అప్పులు ఉన్నాయని తెలియడంతో ఆయన మామ ఆ మొత్తాన్ని చెల్లించినట్లు సమాచారం. అయినప్పటికీ ఆ తర్వాత మళ్ళీ లోన్ యాప్‌ల ద్వారా రూ.4 నుంచి 5 లక్షల వరకు,అదనంగా బ్యాంకులో వ్యక్తిగత రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల మధ్య లోన్ యాప్‌ల వసూళ్లకు సంబంధించి వరుస ఫోన్ కాల్స్ వచ్చినట్లు సమాచారం. అప్పుల విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందనే ఆందోళనతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

బెట్టింగ్ కారణమా? విచారణ జరగాలి

శ్రీనుకు ఆన్‌లైన్ బెట్టింగ్ తో సంబంధం ఉందనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక నిర్ధారణ లేదు. బెట్టింగ్ వల్లే నష్టాలు వచ్చాయా? వసూళ్ల పేరుతో వేధింపులు జరిగాయా? అనే కోణాల్లో సమగ్ర విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు ఒక విన్నపం: బెట్టింగ్ అనేది సరదా ఆట కాదు. మొదట చిన్న మొత్తంతో మొదలై, తర్వాత అప్పుల ఊబిలోకి లాగుతుంది. లోన్ యాప్‌ల వేధింపులకు భయపడి ఒంటరిగా బాధపడకండి. అప్పుల్లో ఉన్నామని భయపడకండి.. కుటుంబంతో, నమ్మకమైన వారితో చెప్పుకోండి.



అదే పరిష్కారానికి మొదటి అడుగు.అక్రమ లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ బెట్టింగ్ పై ప్రభుత్వాలు, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు అండగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

మనస్తాపంలో ఉంటే మాట్లాడండి:

మీకు గానీ, మీకు తెలిసిన వారికి గానీ ఇలాంటి ఒత్తిడి ఉంటే వెంటనే సహాయం తీసుకోండి.

వశ్రీవ హీూచీూూ – 14416 (24ఞ7, ఉచితం)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా వంగాల వెంకన్న గౌడ్



క్రైమ్ మిర్రర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వంగాల వెంకన్న గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఎన్ఎస్ యుఐ లో పనిచేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక సార్లు లాఠీ దెబ్బలు, జైలు జీవితం అనుభవించిన నికార్సయిన ఉద్యమకారుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన సేవలను, నిబద్ధతను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనను టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వంగాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యత అప్పగించిన ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని, అధికార ప్రతినిధిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని అన్నారు. ఆయన నియామకం పట్ల వలిగొండ మండల కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్‌లో సదర్ ఉత్సవాలు ఓరుగంటి మల్లేష్ , మోస్సెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సదర్ ఉత్సవాలలో దున్నపోతుల సయ్యాటలు దద్దరిల్లాయి , ఆకట్టుకున్నాయి . నిర్వాహకులు మాట్లాడుతూ..పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర్లో గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు విన్నాసాలలో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.

